క్లుప్తంగా

మట్టి గాజులతో పట్టాలమ్మ వారికి అలంకరణ



గాజుల అలంకరణలో పట్టాలమ్మ వారు

లక్కవరపుకోట: శ్రావణమాసం సందర్భంగా మండల కేంద్రంలో గ్రామ దేవత పట్టాలమ్మ తల్లిని పురోహితులు ఏ.శ్రీహరి శర్మ పదివేల మట్టి గాజులతో మంగళవారం అలంకరించారు. గ్రామస్తులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు.

ఎమ్మెల్సీ బొత్సకు శుభాకాంక్షలు



ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బొండపల్లి: ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొత్స సత్యనారాయణను మండలంలోని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు విశాఖపట్నంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. బొత్సను కలిసిన వారిలో వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు మీసాల తులసీరాం, వేంద్రాం గ్రామ సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు, గొట్లాం పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మహంతి రమణ, మాజీ ఎంపీటీసీ మండల రామునాయుడు తదితరులు ఉన్నారు.

ఆత్మవిశ్వాసం పెంపొందించేలా బోధన



మాట్లాడుతున్న ఆర్జేడీ విజయ్‌భాస్కర్

బొండపల్లి: విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించేలా పాఠాలతో పాటు ఇతర అంశాలను బోధించాలని ఆర్జేడీ విజయ్‌భాస్కర్ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించేటప్పుడు తల్లిలా, పరీక్షలు నిర్వహించేటప్పుడు ఇన్‌స్పెక్టర్‌లా వ్యవహరించాలని చెప్పారు. విద్యార్థుల ఆత్మగౌరవం కించపరిచేలా మాట్లాడకూడదని, ఏ పరీక్షలు అయినా సరే పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఎంఈఓ శోభారాణి, ఎంఈఓ–2 అల్లు వెంకటరమణ, సీఆర్పీలు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించండి



ఎంఈఓలకు వినతిపత్రం అందజేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

శృంగవరపుకోట: తమ వేతన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తు న్న శానిటేషన్ వర్కర్లు ఆందోళన సీఐటీయూ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్సీ వద్ద మంగళ వారం ఆందోళన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అయిదు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా తమతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని,కుటుంబాలు ఎలా నడుస్తాయని ప్రశ్నించారు. మద్దిల రమణ మాట్లాడుతూ వెంటనే వేతనాలు విడుదల చేయాలని, కార్మికులకు భద్రతా సామగ్రి ఇవ్వాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించి, గుర్తింపు కార్డులు, కనీస వేతనం రూ.12,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంఈఓలు నర్సింగరావు, లక్ష్మికి వినతిపత్రాలు అందచేశారు. జిల్లా కమిటీ ఎం.పార్వతి, స్వాతి, ఎస్.రమణమ్మ, బి.భాస్కరి, టి.జ్యో తి, ఎం.బుద్దమ్మ, కె.వజ్రం, ఎస్.కృష్ణమ్మ, ఎస్.శాంతి పాల్గొన్నారు.

కంచాల వితరణ



విద్యార్థులకు కంచాలు అందజేస్తున్న సర్పంచ్ వెంకటఅప్పారావు

జామి: మండలంలో శాశనపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆ గ్రామ సర్పంచ్ బసవ వెంకటఅప్పారావు మంగళవారం కంచాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అతను మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగించుకుని చక్కగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. హెచ్‌ఎం వర్రి పైడినాయుడు, ఉపాధ్యాయుడు పి.వి.రమణ, పంచాయతీ కార్యదర్శి షబీయాబేగం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రుక్మిణీ, కృష్ణుల కల్యాణం



వేపాడ: రుక్మిణీ, శ్రీకృష్ణుల కల్యాణం జరిపిస్తున్న భక్తులు



వేపాడ: ఉత్సవ విగ్రహాలకు క్షీరాభిషేకం చేస్తున్న భక్తులు



వేపాడ: విశేషాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చిన మూల విరాట్ గోపాలకృష్ణ స్వామి



చీపురుపల్లి: బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు, కేంద్రం ఇన్‌చార్జి బి.కె.శాంతి



చీపురుపల్లి:విజేతలకు బహుమతులు అందజేస్తున్న బి.కె.శాంతి, డిప్యూటీ తహసీల్దార్ రామారావు



చీపురుపల్లి: కోలాటం ఆడుతున్న బాలికలు

వేపాడ:

మండల కేంద్రంలోని గోపాలకృష్ణాలయం వార్షికోత్సవం సందర్భంగా రుక్మిణీ, శ్రీకృష్ణుల కల్యాణం గోపాలకృష్ణ యాదవ సంఘం, గ్రామ పెద్ద ల ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. మూలవిరాట్ గోపాలకృష్ణ విశేషాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారు, అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు అర్చకులు గోపాల జోస్యుల సాయి నేతృత్వంలో క్షీరాభిషేకం చేశారు. స్వామి వారు, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను అలంకరించి కల్యాణ వేదికపైకి తీసుకువచ్చి అష్టోత్తర శత నామ, ప్రత్యేక పూజలు చేసి, అనంతరం కల్యాణం జరిపించారు. ఆల యం వద్ద మధ్యాహ్నం అన్నసమారాధన చేశారు. వేపాడ–వల్లంపూడి జంటగ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అన్నప్రసాదం స్వీకరించారు. సాయంత్రం రుక్మిణీ, శ్రీకృష్ణుల ఉత్సవ విగ్రహాలను జంట గ్రామాల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చీపురుపల్లి: పట్టణంలోని బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆ కేంద్రం ఇన్‌చార్జి బి.కె.శాంతి నేతృత్వంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో కేక్ కట్ చేయించి అందరికీ తి నిపించారు. అనంతరం బెస్ట్ శ్రీకృష్ణ, బెస్ట్ రాధ పోటీలు నిర్వహించారు. పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాల్లో 70 మంది చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన బాల, బాలికలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

డీలర్ల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోపాల్



గోపాల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డీలర్ల సంఘం సభ్యులు

చీపురుపల్లి: రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పట్టణానికి చెందిన ఏనూతల గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ పంచాయతీరాజ్ విశ్రాంత ఉద్యోగుల భవనంలో జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో పట్టణంలోని వంగపల్లిపేట గ్రామానికి చెందిన రేషన్ డీలర్, మండల డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోపాల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. మండల డీలర్లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గోపాల్ విలేకరులతో మాట్లాడుతూ డీలర్లకు ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే జిల్లా సంఘం ద్వారా రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

ఓటర్ల జాబితాలో తప్పులు సరిచేయండి



మాట్లాడుతున్న నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి ప్రమీలాగాంధీ

దత్తిరాజేరు: ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే సరిచేయాలని గజపతినగరం నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి ప్రమీలా గాంధీ బీఎల్‌ఓల కు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బీఎల్‌ఓలతో మంగళవారం సమావేశమయ్యారు. ఈసందర్భం గా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతతో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయించాలని చెప్పారు.మృతి చెందిన వారి వివరాలు సేక రించి ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లు తొలగించాలని అన్నారు. ఇంటి పేర్లు, వ్యక్తుల పేర్లు తల్లిదండ్రుల పేర్లు, చిరునామాలో తప్పులుదొర్లితే వెంటనే సవరించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఫొటోలు స్పష్టంగా గుర్తుపట్టలేని విధంగా ఉంటే వెంటనే కొత్త ఫొటోలు అప్‌డేట్ చేయాల్సిన బాధ్యత బీఎల్‌ఓలపై ఉందని వివరించారు. తహసీల్దార్ విజయభాస్కర్, డీటీ గౌరీశంకర్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్ నాశనం



మాట్లాడుతున్న సీఐ ఏ.వి.రమణ

గజపతినగరం రూరల్: మత్తు పదార్థాలకు బానిసగా మారితే భవిష్యత్ నాశనమవుతుందని గజపతినగరం సీఐ ఏ.వి.రమణ అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో కలి గే అనర్థాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మంగళ వారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అవగాహన లేక ఎం తో మంది యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసగా మారి చేజేతులా జీవి తాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి తాగినా, విక్రయించినా 100 నంబర్‌కు డయల్ చేసి సమాచారం ఇవ్వవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని, అప్రమత్తంగా మెలగాలన్నారు. ఆడపిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవ గాహన కల్పించి, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని ధైర్యం చెప్పారు. పాఠశాల స్థాయిలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కు కృషి చేయాలని సూచించారు. ఎస్‌ఐ లక్ష్మణరావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కుప్పానాయుడు ఆశయ సాధనకు కృషి



కుప్పానాయుడు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీఐటీయూ, రైతు సంఘం నాయకులు

గజపతినగరం: కార్మికవర్గానికి, పీడిత ప్రజానీకానికి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్పవ్యక్తి డాక్టర్ కుప్పానాయుడు అని, ఆయ న ఆశయ సాధనకు అంతా కృషి చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి అన్నారు. కుప్పానాయుడు వర్ధంతిని పురిటిపెంటలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీఐటీయూ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ నిరుపేదలు, దళిత, గిరిజనులు, కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన ఆదర్శ ప్రాయుడు కుప్పానాయుడు అని అన్నారు. పోరాటాలతో గిరిజనులకు భూములు సాధించారని గుర్తు చేశారు. పురిటిపెంట రైతు సంఘం నాయకుడు సారికి బంగారు నాయుడు మాట్లాడుతూ కుప్పానాయుడు రాత్రి బడి నిర్వహించి ఎంతోమందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దారని చెప్పారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు హరికృష్ణ వేణి, జెర్రి రాము, అప్పలరాము తదితరులు పాల్గొన్నారు.

పీఎం జన్‌మన్ పథకంపై అవగాహన



గదబవలస గ్రామస్తులతో సమావేశమైన ఎంపీడీఓ కూర్మనాథ్ పట్నాయక్, సర్పంచ్ జగ్గుబాబు

వేపాడ: పీఎం జన్‌మన్ పథకంపై మండలంలోని గదబవలస గ్రామస్తులకు ఎంపీడీఓ బి.ఎస్.కూర్మనాథ్ పట్నాయక్ మంగళవారం అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి జన జాతీ ఆది వాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్‌మన్) పథకం అమలుకు జిల్లాలో మొదటి విడతలో ఐదు గ్రామాలను ఎంపిక చేశారని, అందులో గదబవలస ఒకటి అని చెప్పారు. ఈ పథకం ద్వారా గ్రామంలో తాగునీరు, పోషకాహారం, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్, రహదారి, టెలికాం కనెక్టివిటీ తదితర ప్రాథమిక సౌకర్యాలు కల్పించనున్నట్లు వివరించారు. ప్రజల సామాజిక,ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే లక్ష్యంగా పథకం అమలు చేస్తారన్నారు. పెదకృష్ణరాజపురం నుంచి గదబవలసకు సుమారు 4.5 కిలో మీటర్ల మేర రోడ్డు అభివృద్ధికి ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ ముమ్మలూరి జగ్గుబాబు, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రైతు శక్తి, ఉత్పత్తిదారుల సంఘ సమావేశం



మాట్లాడుతున్న నాబార్డు డీడీఎం నాగార్జున

జామి: మండలంలోని శిరికిపాలెం గ్రామంలో రైతుశక్తి, ఉత్పత్తిదారుల సహకార సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం ,జిల్లా రైతుసంఘం అధ్యక్షుడు బి.రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.అతిథిగా హాజరైన నాబార్డు డీడీఎం నాగార్జున మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘం మరింత అభివృద్ధి సాధించేందుకు రైతులు సంఘటితం కావాలని అన్నారు. సంఘం అభివృద్ధికి సూచనలు, సలహాలు సూచనలు చేశారు. అనంతరం 2021–22 ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హమాలీల ఛార్జీలు అందజేశారు. సబల కార్యదర్శి కె.సరస్వతి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ దేవీ ప్రసాద్, బోర్డు మెంబర్లు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు



లారీ డ్రైవర్‌కు బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తున్న ఎస్‌ఐ లక్ష్మణరావు

గజపతినగరం: మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ కె.లక్ష్మణరావు హెచ్చరించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై మంగళవారం వాహన తనిఖీలు చేశారు. వాహన చోదకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నింబధనలు పాటించాలని సూచించారు.

పశువులకు టీకాలు



మెరకముడిదాం: చినబంటుపల్లిలో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి హైమావతి

మెరకముడిదాం: జాతీయపశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా చినబంటుపల్లి, సింగవరం, ఇప్పలవలస, బిళ్లలవలస గ్రామాల్లో గర్భాం పశువైద్యాధికారి సీహెచ్.హైమావతి ఆధ్వర్యంలో మంగళవారం పశువైద్య శిబిరాలు నిర్వహించారు. 756 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మూగజీవాలకు సోకే అతిప్రమాదకర వ్యాధుల్లో గాలికుంటు వ్యాధి ఒకటని అన్నారు. ఈవ్యాధి సోకడం వల్ల పశువుల గిట్టల్లో నాలుకమీద కురుపులు వస్తాయని, సరిగా నడవలేవని, మేత కూడా తీసుకోలేవని తెలిపారు. పాడిరైతులు తమ పశువులకు తప్పక టీకాలు వేయించాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు కోట్ల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

గంట్యాడ మండలంలో..

గంట్యాడ: మండలంలోని పెంటశ్రీరాం, సిరిపురం గ్రామాల్లో మంగళవారం పశువైద్య శిబిరాలు నిర్వహించారు. పశు సంవర్ధకశాఖ సిబ్బంది పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు



పెద్దకొండ వద్ద జేసీబీతో గ్రావెల్‌ను ట్రాక్టర్‌కి ఎత్తుతున్న దృశ్యం

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని కోనూరు గ్రామంలో టీడీపీకి చెందిన కొందరు వ్యక్తులు కోళ్ల ఫారాల కోసం గ్రామానికి చెందిన పెద్ద కొండ గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్నారని ఆగ్రామ సర్పంచ్ బూడి శ్రీరాములు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రావెల్ అక్రమ తవ్వ కాల విషయం వీఆర్‌ఓ దృష్టికి తీసుకువెళ్లినా స్పందించకపోవడంతో తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యా దు చేసినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు ఆర్‌ఐ అచ్యుతరావు గ్రామంలో విచారణ చేశారు. అయితే తవ్వకాలు పెద్దకొండపై జరగలేదని, గ్రామ రెవెన్యూ పరిధిలోని 239–5 సర్వే నంబర్‌లోని వత్సవాయి రాజేశ్వరికి చెందిన డీపట్టా భూ మిలో జరిగినట్లు ఆర్‌ఐ చెప్పారు. పంటసాగుకు అనువుగా జేసీబీతో భూమిని చదును చేయిస్తున్నామని, రైతులు మట్టి కావాలని అడగడంతో ట్రాక్టర్లతో తరలించేందుకు అంగీకరించామని భూయజమాని చెప్పారని, నివేదికను జాయింట్ కలెక్టర్‌కు పంపించామని తెలిపారు.

తవ్వకాలు చేసింది కొండభూమిలోనే..

ప్రైవేటు వ్యక్తి భూమిలో గ్రావెల్ తవ్వినట్లు ఆర్‌ఐ చెబుతుండడంపై ఫిర్యాదుదారుడు, సర్పంచ్ శ్రీరాములనాయుడు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ విలేకరులతో మాట్లాడుతూ అధికార బలంతో టీడీపీ నాయకులు పెద్దకొండ వద్ద అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపి పెద్ద ఎత్తున తరలిం చారని తెలిపారు. తవ్వకాలు జరిగిన ప్రాంతాని కి, రెవెన్యూ అధికారులు చెబుతున్న సర్వే నంబర్‌కు అసలు సంబంధమే లేదని అన్నారు. రెవెన్యూ అధికారులు చెబుతున్న ఆకుటుంబానికి ఇచ్చిన భూమి వేరొక చోట ఉందని, అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు చేసేసరికి రెవెన్యూ అధికారులు 239–5 సర్వే నంబర్‌తో లింకు పెట్టి మట్టి తవ్వారని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చర్యలు తీసుకోవాలిస్సిన అధికారులే అక్రమార్కులకు అండగా నిలబడడం సరికాదన్నారు.

నేత్రదానంపై అవగాహన



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థినులు

కొత్తవలస: జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా వియ్యంపేటలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి గోపాలకృష్ణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినులతో కలిసి మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. నేత్ర దానం– మహా దానమని, నేత్ర దానం చేయండి –ఇద్దరు అంధులకి చూపునివ్వండి అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఆప్తాలమిక్ ఆఫీసర్ సీహెచ్.ఈశ్వరరావు మాట్లాడుతూ పెద్దలు చెప్పినట్లు సర్వేంద్రియానం నయనం ప్రధానమని అన్నారు. మరణానంతరం నేత్రాలు మట్టిలో కలిసిపోకుండా దానం చేస్తే, అంధులకు చూపు ప్రసాదించే వారవుతారని చెప్పారు. దృష్టి లోపం ఉన్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి, అవసరమైన శస్త్రచికిత్సను ఉచితంగా చేసి కళ్లద్దాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లాడుతూ పిల్లల్లో దృష్టి లోపం రాకుండా ఆకుకూరలు,బొప్పాయి, మామిడి, బీట్‌రూట్ వంటివి తినాలన్నారు.అనంతరం విద్యార్థినులకు నేత్రదానంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పీహెచ్‌సీ వైద్యసిబ్బంది సత్యారావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు అందించండి



మాట్లాడుతున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు

దత్తిరాజేరు: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు ఇబ్బంది లేకుండా మండలంలోని అన్ని రైతుసేవా కేంద్రా ల్లో ఎరువులు అందుబాటులో ఉంచేలా వ్యవసాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ తో కలిసి మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో లేవని రైతుల నుంచి తమకు ఫిర్యాదులు వస్తున్నా యని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు అందించేవారమని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సకాలంలో ఎరువులు తెప్పించి రైతులకు అందించాలని కోరారు.

గంబూషియా చేపలతో దోమల నివారణ



మెట్టపల్లి చెరువులో గంబూషియా చేప పిల్లలను విడుదల చేస్తున్న వైద్య సిబ్బంది

చీపురుపల్లి: దోమల నివారణ కోసం చెరువులు, నీటి కుంటల్లో గంబూషియా చేప పిల్లలను విడుదల చేస్తు న్నట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరావు చెప్పారు. మెట్టపల్లి గ్రామ సమీపంలోని చెరువులో వైద్యసిబ్బంది మంగళ వారం గంబూషియా చేప పిల్లలను విడిచిపెట్టారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ చీపురుపల్లి మేజర్ పంచాయతీతో పాటు కర్లాం పీహెచ్‌సీ పరిధి గ్రామాల్లోని చెరువుల్లో మూడు రోజులుగా వైద్యసిబ్బంది ద్వారా గంబూషియా చేప పిల్లలను విడిచిపెడుతున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 10వేలకుపైగా గంబూషియా చేప పిల్లలను చెరువుల్లో వదిలామని తెలిపారు. దోమల లార్వాను గంబూషియా చేపపిల్లలు తినేస్తాయని, తద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చన్నారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నివాస పరిసరాల్లో మురుగు నీరు నిల్వలేకుండా చూసు కోవాలన్నారు.

గిరిశిఖర పాఠశాల హెచ్‌ఎంపై ఫిర్యాదు



ఎంఈఓ జగదీశ్వరరావుకు ఫిర్యాదు చేస్తున్న మారిక గ్రామ గిరిజనులు



పాఠశాలలో విద్యార్థుల వర్క్ బుక్‌లను పరిశీలిస్తున్న ఎంఈఓ

వేపాడ: మండలంలోని కరకవలస పంచాయతీ శివారు గిరిశిఖర గ్రామం మారిక ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ జగదీశ్వరరావు మంగ ళవారం సందర్శించారు. కొండపై ఉన్న పాఠశాలకు ఏపీ రైతుసంఘం జిల్లా నాయకులు చల్లా జగన్, గాడి అప్పారావుతో కలిసి నడుచు కుని వెళ్లారు. విద్యార్థుల వర్క్ బుక్స్ పరిశీలించడంతో పాటు వారి అభ్యసనా సామర్థ్యాన్ని ఎంఈఓ పరీక్షించారు. కొండపై నివాసం ఉంటున్న గిరిజనులు ఎంఈఓను కలిసి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, వీరిలో ఒకరు మాత్రమే పాఠశాలకు వస్తున్నారని, హెచ్‌ఎం సరిగారావడం లేదని ఫిర్యాదు చేశారు. హెచ్‌ఎం ఆగస్టు 8న పాఠశాలకు వచ్చారని, మళ్లీ ఇంత వరకు రాలేదని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన స్థానంలో మరో ఉపాధ్యాయుడిని నియమించాలని వినతిపత్రం అందజేశారు.

అనఘాదేవిగా రాజరాజేశ్వరీ దర్శనం



బొండపల్లి: రాజరాజేశ్వరీదేవి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

బొండపల్లి: శ్రావణ మాసం సందర్భంగా దేవుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు భక్తులకు అనఘాదేవిగా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు దూసి శ్రీధర్ శర్మ మహిళలతో కుంకుమ పూజలు చేయించారు.